# అన్యులకు యేసు సువార్తీకరణ

## (Jesus' Evangelism of the Gentiles)

అపొస్తలుల కార్యములు 17-28 అధ్యాయములు

| పాత్రలు | భౌగోళిక ప్రాంతము | విరోధులు |
|---|---|---|
| పౌలు,సీలా. 15:40 తిమోతి & లూకా కలిశారు. 16:1,10 | ఆసియాగుండా దెర్బే నుండి త్రోయకు. 16:6-8 | |
| లూదియ 16:14; చెరసా లధి. కారి 16: 33 లూకా అక్కడ ఉన్నాడు 17:1 | ఫిలిప్పి. 16:12 | బానిస పిల్ల యొక్క యజమానులు. 16:19 జనసమూహము. 16:22 |
| యాసోనుకు జామీను. 17:9 | థెస్సలొనీకయలో సమాజ మందిరము. 17:1 | మత్సరము కలిగిన యూదులు. 17:5 |
| సీల, తిమోతి ఇక్కడ ఆగి పోయినారు. 17:15 | బెరయ. 17:10 | థెస్సలొనీకయ నుండి యూదులు. 17:13 |
| పౌలు, దియొనూసియు, దమరి విశ్వసించినారు. 17: 34 | ఏథెన్సు. 17:16 | ఎపికూరీయులు మరియు స్తోయికు జ్ఞానులు. 17:18 |
| పౌలు, అకుల, ప్రిస్కిల్ల, సీల, తిమోతి. 18:1-5 | కొరింథులో 1 1/2 సం॥లు సమాజ మందిరము తీతియు యూస్తు ఇల్లు. 18:7 | "యూదులు ఏకీభవించి పౌలు మీదికి లేచి న్యాయ పీఠము ఎదుటకు అతని తీసుకొనివచ్చిరి." 18:12 |
| పౌలు, ప్రిస్కిల్ల మరియు అకుల ఎఫెసులో ఉండిరి అపొల్లోకు బోధించినారు. 18:19,26 | కొరింథు నుండి ఎఫెసు & సిరియా ద్వారా యెరూష లేము నకు. 18:18. అక్కడ నుండి అంతియొక యకు. 18:22 | |
| పౌలు తిరిగి వచ్చినాడు. 19:1 | ఎఫెసు: సమాజ మందిరము, తురన్ను అను ఒకని పాఠశాలలో 2 సం॥లు. 19:9 | కొందరు యూదులు జన సమూహము ఎదుట ఈ మార్గమును దూషించిరి. 19:9 దేమేత్రి. 19:38 |
| పౌలు, తిమోతి మరియు ఎరస్తు. 19:22 | మాసిదోనియకు గ్రీసుకు. 20:1,2 | యూదులు కుట్ర చేసిరి. 20:3 |
| పౌలు మరియు ఏడు గురు ఇతర సహోదరులు సంఘములకు సహాయము తీసుకు వెళ్ళిరి. 20:4 పౌలు ఎఫెసు నుండి వచ్చిన పెద్దలు. 20:17-38 | యెరూషలేమునకు ప్రయాణము. 19:21; 20:17 ఫిలిప్పులో లూకా పౌలు జట్టుతో చేరినాడు. 20:6. మిలేతు. 20:17 | "మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు." 20:30 |
| పౌలు, లూకా, కైసరయ నుండి కొందరు శిష్యులు. 21:15 | మొదటి నుండి శిష్యుడుగా ఉండిన మ్నాసోను పట్టణమైన యెరూషలేము ఇంటిలో. 21:16 | |
| పౌలు మరియు యాకోబు మరియు సంఘపు ఇతర పెద్దలతో సహోదరులు. 21::17,18 | యెరూషలేము. 21:17 | పెద్దల నుండి వ్యతిరేకత లేదు, అయితే విశ్వాసులైన యూదులు ధర్మశాస్త్రము మరియు సున్నతిని గూర్చి మత్సర పడినారు. 21:21 |

| పాత్రలు | భౌగోళిక ప్రాంతము | విరోధులు |
|---|---|---|
| పౌలు, రోమా ప్రజలు. 22:28 | దేవాలయము. 21:26 రోమీయుల ద్వారా పౌలు బంధింపబడుట. 22:24 | ఆసియా ప్రాంతము నుండి కొందరు యూదులు. 21:27 |
| మహా సభ ఎదుట పౌలు. 23:1 | యెరూషలేము | పౌలును చంపు వరకు ఆహారము ముట్టమని కొందరు యూదులు కుట్రపన్నినారు. 23:12 |
| ప్రధానయాజకుడైన అననీయ ఎదుట పౌలు. 24:1 | కౌసరయలో ఫేలిక్సు సభలో. 24:1 రెండు సంవత్సరములు గడచినవి, ఫేలిక్సు స్థానములో ఫేస్తు వచ్చాడు. 24:27 | యూదా నాయకులు పౌలును చంప నిరీక్షంచుచున్నారు. 25:1-3 పౌలు కైసరు ఎదుటనే చెప్పుకొంటా నన్నాడు. 25:11 |
| పౌలు, అగ్రిప్ప బెర్నికే మరియు ఫేస్తు. 25:13 పౌలు, లూకా మరియు అరిస్తార్కు, శతాధి పతియైన యూలి. 27:1,2 పౌలు, ఇతరులు. ---------------------------- అతనినికాయుటకు ఉన్న సైనికులతో పౌలు. 28:16 | కైసరయ ---------------------------- మధ్యదర సముద్రము, అద్రియ సముద్రము. 27:27 ---------------------------- మెలితే. 28:1 ---------------------------- రోమా | పౌలు బ్రతుక కూడదని యూదులు అనుకొన్నారు. 25:24 ---------------------------- ---------------------------- ---------------------------- |

| ప్రభువు సన్నిధి తెలియబడుట | పత్రికలు |
|---|---|
| పౌలు బితూనియాకు వెళ్లుటకు పరిశుద్ధాత్మ అనుమతించలేదు 16:7. "మాసిదోనియాకు వచ్చి మాకు సహాయము చేయుము" అని పిలుపు. 16:9,10 | "క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి.... తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్య మగుచున్నది" గలతీ 1:6. |
| మహాభూకంపము. 16:26 | ఫిలిప్పి సంఘములో అధ్యక్షులు, పరిచారకులు ఉన్నారు. ఫిలిప్పి 1:1. వారుపౌలుకు సహాయపడినారు 4:14,15 |
| | "కాబట్టి మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరియైతిరి." 1 థెస్స. 1:7 |
| | |
| | |
| "నీవు భయపడక మాటలాడుము, మౌనముగా ఉండకుము.... ఈ పట్టణములో నాకు బహుజనమున్నది. 18:9,10 | "అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపొస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. 2 కొరింథీ. 11:13 |
| | |
| పౌలు ద్వారా దేవుడు విశేషమైన అద్భుతములను చేయించెను. 19:11 "యూదులేమి గ్రీసు దేశస్తులేమి ఆసియాలో కాపురమున్న వారందరును ప్రభువు వాక్యము వినిరి." 19:10 | అన్యజనులు సువార్త వలన క్రీస్తు యేసునందు యూదులతో పాటు సమాన వారసులు. ఎఫెసీ. 3:6 |
| | |
| ఎఫెసులో పౌలు ఐతుకును బ్రతికించెను. 20:9, 10 | "మునపటి నుండి పాపము చేయుచుండిన వారికిని మిగిలినవారి |

| | |
|---|---|
| "ఇదిగో నేనిప్పుడు ఆత్మయందు బంధింపబడినవాడనై యెరూషలేము నకు వెళ్ళుచున్నాను. అక్కడ నాకు ఏమి సంభవించునో తెలియదు." 20:22 | కందరికిని... నేను తిరిగి వచ్చిన యెడల కనికరము చూపను." 2 కొరింథీ. 13:2 "మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా...నడుచుకొనవలెననిప్రభువు ను బట్టి, ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను." ఎఫెసీ. 4:3 |
| | |
| | |
| గమనిక: యెరూషలేములో మెడ వంచని యూదులకు మారుమనస్సు పొంది, అన్యులను దేవుని పిల్లలుగా అంగీకరించుటకు యేసు మరొక అవకాశమును ఇచ్చి యున్నాడు. 22:21 | "అయితే దేవుని మాట తప్పిపోయినట్టు కాదు; ఇశ్రాయేలు సంబంధులందరును ఇశ్రాయేలీయులు కారు." రోమా 9:6 |
| 'ఆ రాత్రి ప్రభువు అతని యొద్ద నిలుచుండి ధైర్యముగా ఉండుము యెరూషలేములో నన్ను గూర్చి నీవేలాగు సాక్ష్యమిచ్చితివో ఆలాగున రోమాలో కూడ సాక్ష్యమియ్యవలసి యున్నదని చెప్పెను.' 23:11 | "అవును సహోదరులారా, మీరుయూదయాలో క్రీస్తు యేసునందున్న దేవుని సంఘములను పోలి నడుచుకొనిన వారైతిరి. వారు యూదుల వలన అనుభవించినట్టి శ్రమలే మీరును మీ సొంత దేశస్థుల వలన అనుభవించితిరి." 1 థెస్స. 2:14 |
| | "అయితే మీరు వెలిగింపబడిన మీదట, శ్రమలతో కూడిన గొప్పపోరాటము సహించిన పూర్వపు దినములు జ్ఞాపకము తెచ్చుకొనుడి." హెబ్రీ 10:32 |
| "దేవుడు మృతులను లేపునను సంగతి నమ్మతగనిదని మీరేల యెంచుచున్నారు?" 26:8 | "నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే, చావైతే లాభము." ఫిలిప్పీ. 1:21 |

| | |
|---|---|
| "నేను ఎవని వాడనో, ఎవనినిసేవించుచున్నానో ఆ దేవుని దూత గడచినరాత్రి నా యొద్ద నిలిచి పౌలా,భయపడకుము; నీవు కైసరు ఎదుట నిలువవలసియున్నది." 27:23,24 | |
| | |
| పౌలు పాముకాటునుండి కాపాడబడ్డాడు. 28:4 పౌలు, పొంప్లీ తండ్రిని, ఇతరులను స్వస్థపరచినాడు. 28:8,9 "ఇశ్రాయేలు యొక్క నిరీక్షణ కోసము ఈ గొలుసులతో కట్టబడియున్నాను." 28:20 | "కాబట్టి దేవుని వలనైన ఈ రక్షణ అన్యజనుల యొద్దకు పంపబడియున్నదని మీరు తెలిసికొందురు గాక. వారు దాని విందురు." 28:28 |

ఈ వరుస పాఠముల యొక్క గురి యేసుక్రీస్తు సువార్త ప్రణాళిక యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పటమే. లూకా రెండు వృత్తాంతముల ద్వారా యేసును అనుసరించిన తరువాత, తన శిష్యులు మంచి ఆరాధన నిర్వహించునట్లు భూమి మీద మంచి సమావేశ స్థలము కట్టుటకు ఆయన పరలోక గృహమును విడిచి రాలేదనుననది స్పష్టము. ఆయన నశించిన దానిని వెదకి రక్షించుటకు" వచ్చెను. తన మొదటి ప్రేమను విడిచిపెట్టని ప్రభువు సంఘము ఇంకా యేసుక్రీస్తు పరిచర్యలో పనిజేస్తుందని మనము ముగింపునకు రావచ్చును (ప్రకటన 2:4-6). యేసు "మొదటి ప్రేమ" సువార్తీకరణ అవుటవలన, తన ప్రజల ప్రతి సంఘము యొక్క మొదటిప్రేమ అదే అవ్వాలి. "అపొస్తలుల కార్యములలో మన రాజు యొక్క సువార్తీకరణ ఫలితము" ఐదవ వరుస శీర్షిక.

## చర్చ కొరకైన ప్రశ్నలు

యేసుక్రీస్తు ద్వారా దేవుని సువార్తీకరణను గూర్చిన లూకా కథను అనుసరిం చుటకు ఈ చార్టు రూపొందించబడినది. ఇది రోమాలో ముగిసిన పౌలు రెండవ సువార్త ప్రయాణముతో ప్రారంభించబడినది. మిగిలిన భాగములో లూకా క్రొత్త బోధ లేమి పరిచయము లేయలేదు, అయినప్పటికి, చాలా క్రొత్త సంగతులు మనం నేర్చుకొన వచ్చును. పౌలు పత్రికలు ఎక్కడికి పంపించినాడో ఆ భౌగోళిక ప్రాంతములను గూర్చి మనము తెలిసికొనవచ్చును. క్రీస్తు విరోధులైన సాతాను పక్షమువారిని మనము కలువవచ్చును మరియు రోమా ప్రపంచము యొక్క సువార్తీకరణలో ప్రభువు ప్రత్యక్ష జోక్యము తెలుపబడుట మనము గమనింపవచ్చును. అది వ్రాయబడిన మూడు

స్థాయిలలో దానిని ఒకే సారి మనము చదువగలిగినట్లయితే, అది ఒక గొప్ప కథవు తుంది. మొదటి భాగము, మూడవ పాఠములో వృత్తాంతమును ఎలా చదువవలెనో చూడండి. మీ బైబిలు అపొస్తలుల కార్యములు పదహారవ అధ్యాయమువైపు తెరచి, దయచేసి పైనుండి ఎడమచేతి వైపునుండి చదువుట ప్రారంభించండి. చార్టు ఎడమ నుండి కుడికి చదువుటకు రూపొందించబడినది. దయచేసి శీర్షికలు గమనించండి. కుడి ప్రక్క చివరి వరుసలో పౌలు ఆసియాలోని సంఘములకు వ్రాసిన పత్రికల నుండి ఎత్తి వ్రాసిన వాటిని కనుగొంటారు.

1. చివరిగా జతకలసిన వ్యక్తి పేరు చెప్పుము, అయితే తరువాత పౌలు, సీల సువార్త ప్రయాణము నుండి అతడు విడిపోయినాడు.
2. ఈ ప్రయాణము యొక్క భౌగోళిక భాగమును ఎవరు నడిపిస్తున్నారు?
3. పౌలు, సీల ఫిలిప్పిలో చెరసాలలో ఎందుకు పెట్టబడ్డారు? యేసు వారిని ఎలా విడిపించినాడు?
4. గలతీయలోని సంఘములు "ఆటంక పరచబడినవి," ఒకవేళ పరిసయ్యులు ద్వారా కావచ్చును. సంఘములు కఠినమైన శ్రమను తప్పించుకొనిన రెండు పట్టణముల పేర్లు వ్రాయుము.
5. ఏథెన్సులో వ్యతిరేకత వ్యత్యాసముగా ఎందుకున్నది?
6. కొరింథీలో పౌలుకు ప్రభువు యొక్క ప్రత్యేక సందేశమేమిటి?
7. పౌలు మూడవ సువార్త ప్రయాణములో ఉన్నప్పుడు కొరింథులోని సంఘమును కలవరపెట్టుటకు యూదులు ఉపయోగించిన పద్ధతి ఏమిటి?
8. యేసు పరిచర్యకు విశ్వాసులైన భార్యభర్తల జట్టు పేరు తెలుపుము.
9. ఆసియా, ఐరోపాలో పౌలు తన మూడవ ప్రయాణములో ఎక్కువ సమయము ఎక్కడ గడుపుతూ బోధించినాడు?
10. ఎఫెసులోని పెద్దలను గూర్చి పౌలు ప్రకటించిన విచారకరమైన సంగతేమిటి?
11. ఎఫెసులోని సంఘపెద్దలను దర్శించుటకు పౌలు అగినప్పుడు, అతడు యెరూష లేము వెళ్లుచున్నాడు. ఎంతో కాలమునుండి సంఘములు పనిచేస్తున్న సహకార ప్రణాళికను పౌలు ఇతరులనేకులు నెరవేరుస్తున్నారు. ఆ ప్రణాళిక ఏమిటి?
12. పై ప్రణాళిక మంచిగా నడుస్తున్నట్లు కనిపించినప్పటకి, పౌలు ప్రయాణములను, వ్యక్తిగత జీవితమును కప్పుచున్న మరొక సంగతి ఉన్నది. అదేమిటి?
13. పౌలు క్షేమంగా యెరూషలేమునకు వచ్చియున్నాడు. యెరూషలేములోని సంఘము ను నడిపించుటకు, జాగ్రత్తగా కాపాడుటకు ఎలాంటి నాయకుల సముహము కనిపిస్తుంది?
14. తన రక్తమునందలి నూతన నిబంధనను అంగీకరించు మరొక అవకాశమును యూదులకు యేసు ఎలా ఇచ్చియున్నాడు?
15. పౌలు చివరిగా ఒక మాట చెప్పేవరకు, యెరూషలేములోని యూదా సమూహ ములు పౌలు చెప్పిన సాక్ష్యము వినుచుండిరి, తరువాత సంఘటనలు చేయిదాటి పోయినవి. అతడు చెప్పిన మాట ఏమిటి?
16. యెరూషలేమునకు రాకముందు పౌలు రోమా పత్రికను వ్రాసియున్నాడు. రోమా సామ్రాజ్యమంతటిలో యేసు కడుతున్న క్రొత్త సంఘములలో సహవాస సమస్యను తీర్చుటకు అతడు తన పత్రికను వ్రాసినాడు. అల్లరి మూకలు అతడిని చుట్టు ముట్టునట్లు అతడు చెప్పిన మాటకు మరియు తన పత్రికలో అతడు చేస్తున్నదానికి మధ్య సంబంధము ఏమిటి?
17. పౌలు యెరూషలేమునకు తిరిగి వచ్చుట మరియు అతనిని బంధించిన తరువాత జరిగిన సంగతులు ఏ విధముగా ఒక సంపూర్ణ కథగా అయినవి?
18. అతడు చివరికి రోమా వెళతాడని పౌలుకు ఎలా తెలుసు?